## క్లుప్తంగా

### నిరసన కార్యక్రమానికి తరలిరండి

**జమ్మికుంట:** యూపీఎస్ పెన్షన్ పథకానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా టీజేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట టీజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే ఉపాధ్యాయుల నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అవాల నరహరి, జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. యూపీఎస్ పథకంతో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ అనంతరం జీవితానికి ఎలాంటి భద్రత ఉండదన్నారు.

### విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరపాలి



మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

**హుజూరాబాద్:** ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటంపై ప్రభుత్వం సీబీ సీఐడీతో విచారణ జరిపించాలని తెలంగాణ విద్యార్థి యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కర్ర శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులను అధిక ఫీజుల కోసం వేధించడంతో పలు ప్రైవేట్ విద్యాసంస్థల్లో మానసిక వేదనకు గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాపోయారు.

### పొరహక్కుల దినోత్సవానికి హాజరైన అధికారులు

**శంకరపట్నం:** లింగాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి అధికారులు హాజరయ్యారు. శుక్రవారం నిర్వహించిన వేడుకలకు తహసీల్దార్, ఎంపీడీవో, ట్రాన్స్‌కో ఏఈ రాలేదని, కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అంతడ్పుల సతీశ్ డిమాండ్ చేసిన విషయం విదితమే. శనివారం లింగాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో కృష్ణప్రసాద్, ఏఈ మొగిళి, నాయకులు రాజకొంరయ్య, శ్రీనివాస్, నర్సయ్య తదితరులున్నారు.

### నిధుల వినియోగంపై అవగాహన

**రామడుగు:** రామడుగు, గంగాధర మండలాల్లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శనివారం రామడుగు జిల్లాపరిషత్ పాఠశాలలో పీఎఫ్ఎంఎస్ సైట్‌లో నిధులను వినియోగించుకోనే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూడీఐఎస్ఈ ప్లస్‌లో స్టూడెంట్, టీచర్ ప్రొఫైల్‌పై వివరించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు, మధ్యాహ్న భోజనంపై తెలిపారని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పద్మజ, పద్మ, శశికాంత్‌రెడ్డి, ఆర్పీ ప్రేమ్‌చంద్రారెడ్డి పాల్గొన్నారు.


### ఎస్‌జీఎఫ్ విజేతలు వీరే..

**శంకరపట్నం:** కేశవపట్నం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఎస్‌జీఎఫ్ అండర్-14, అండర్-17 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ బాలుర జట్ల క్రీడాపోటీల్లో శనివారం ఫైనల్ మ్యాచ్‌లు జరిగినట్లు క్రీడా కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. సీనియర్స్‌లో కబడ్డీ విన్నర్ బాలుర జట్లు మోడల్ స్కూల్, రన్నర్ ఏరడపల్లి, జూనియర్‌లో విన్నర్ తాడికల్, రన్నర్ మెట్‌పల్లి, ఖోఖో సీనియర్‌లో విన్నర్ తాడికల్, రన్నర్ మోడల్ స్కూల్, జూనియర్‌లో విన్నర్ మోడల్ స్కూల్, రన్నర్ కొత్తగట్టు, వాలీబాల్ సీనియర్స్‌లో విన్నర్ కేశవపట్నం, రన్నర్ మోడల్ స్కూల్, జూనియర్స్‌లో విన్నర్ కేశవపట్నం, రన్నర్ ఏరడపల్లి పాఠశాల క్రీడాజట్లు విజయం సాధించినట్లు వివరించారు.

### సభ్యత్వ నమోదు ముమ్మరం చేయాలి

**సైదాపూర్:** బీజేపీ సభ్యత్వ కార్యక్రమాన్ని మండలంలో ముమ్మరం చేయాలని మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌రెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో సభ్యత్వ నమోదుపై అవగాహన సమావేశంలో మాట్లాడారు. వీరమల్ల రవీందర్‌రెడ్డి, రమణారెడ్డి, మల్లేశం, మొండయ్య, మల్లారెడ్డి, వీరరాఘవరెడ్డి, మధుమోహన్‌రెడ్డి, శ్రీనివాస్, అశోక్, నీర్ల సతీశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### విరమణ రోజే పెంఛన్ పత్రాలు అందజేత



పత్రాలు అందిస్తున్న డీఈవో జనార్దన్‌రావు

**మానకొండూర్ రూరల్:** విరమణ రోజే ఉద్యోగికి పింఛన్ పత్రాలను అందించడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రావు అన్నారు. గట్టుదుద్దెనపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు టి.రాజేంద్రప్రసాద్ విరమణ కార్యక్రమం శనివారం జరిగింది. ఎంఈవో మధుసూదనాచారి, ఉపాధ్యాయులు సుదర్శన్, రాజిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సునీత, శంకరయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## శివయ్యకు లక్ష బిల్వార్చన



**శంకరపట్నం:** మొలంగూర్ శివాలయంలో శనివారం వేద పండితులు లక్ష బిల్వార్చన పూజలు చేశారు. పూజారి శివప్రసాద్, వేద పండితులు భంగిమఠం నాగయ్య, నిరంజనస్వామి, మల్లికార్జునశర్మ, ఫణిధర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. మాజీ సర్పంచ్ శంకరయ్య, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుడి శోభాయాత్ర



**హుజూరాబాద్:** పట్టణంలో త్రైత సిద్ధాంత ప్రబోధా సేవాసమితి ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణుడి విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు భగవద్గీత శ్లోకాలు ఆలపించారు. వేదిక హుజూరాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్, సతీశ్‌చారి, రమేశ్‌చారి, గోపికృష్ణ, వంశీకృష్ణ, తిరుపతి, రామస్వామి, రాంబాబు, శ్రీకుమార్, శివసాయి, ఫణిందర్‌రెడ్డి, నరేశ్, లక్ష్మణ్, శ్రీధర్ తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

## హనుమాన్ చాలీసా పారాయణం



**చొప్పదండి:** శ్రావణ మాసం చివరి శనివారం పురస్కరించుకొని పట్టణంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చాలీసా పారాయణం చేశారు. హనుమాన్ భజన మండలి, సేవాదళ్ సభ్యులు ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. దండె రాజయ్య, చీకట్ల లచ్చయ్య, దండె రవీందర్, డోలక్ రాజు, అనుమల్ల సుధాకర్, దండె రమాదేవి, గుర్రం జయప్రద, గుర్రం విజయలక్ష్మి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



**హుజూరాబాద్‌రూరల్:** పట్టణంలోని అంబేడ్కర్ కూడలి వద్ద ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. ఏ వాహనం ఎటు నుంచి వస్తుందో తెలియని గందరగోళ పరిస్థితి ఉంది. కరీంనగర్-వరంగల్, హుజూరాబాద్-జమ్మికుంట ప్రధాన రహదారులపై వచ్చే వాహనాలు వేగంగా వస్తున్నాయి. ఈ దారి గుండా పాదచారులు భయందోళనకు గురవుతున్నారు. వెంటనే ట్రాఫిక్ సిగ్నళ్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి

జి.సమ్మయ్య, మున్సిపల్ కమిషనర్, సెల్ నం.: 7032651516

**వాట్సప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

# గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం



అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

**హుజూరాబాద్:** గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం తీసుకొచ్చిందని హుజూరాబాద్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం హుజూరాబాద్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం, సైదాపూర్, వీణవంక మండలాల్లోని ఆయా గ్రామాల గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం ధరించడంపై అవగాహన కల్పించారు.

# జ్యోతిష్మతిలో ఐబీఎం వర్క్‌షాప్



అవగాహన కల్పిస్తున్న లక్ష్మణ్‌రావు

**తిమ్మాపూర్:** మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(అటానమస్) కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు శనివారం ఐబీఎం స్టూడెంట్ డెవలపర్ ప్రోగ్రాంపై వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్‌షాప్‌ను కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు, సెక్రటరీ జువ్వాడి సుమిత్‌సాయి ప్రారంభించారు. ఎడ్యునెట్ ఫౌండేషన్ సహకారంతో ఈ వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థులు క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్‌తో సహా అనేక రంగాల్లో అత్యంత డిమాండ్ ఉన్న ఐటీ నైపుణ్యాలను నేర్చుకోడానికి, జాబ్ మార్కెట్‌లో అవసరమైన అభివృద్ధి చెందడానికి ఐబీఎం సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించడంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ప్రయోగాత్మకంగా నేర్చుకునే అవకాశం కలిపించారు. ఎడ్యునెట్ ఫౌండేషన్ మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్‌రావు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఐబీఎం స్కిల్ బిల్డ్ ప్లాట్‌ఫామ్ ద్వారా స్కిల్స్‌బిల్డ్ స్టూడెంట్ డెవలపర్ ప్రోగ్రాంను ప్రవేశపెట్టిందని తెలిపారు. విద్యార్థులు 20 భాషల్లో 200 ఉచిత కోర్సులపై పట్టు సాధించాలని, భవిష్యత్ ఉద్యోగ ఉపాధి కోసం కీలకమైన నైపుణ్యాలపై దృష్టి సారించాలని చైర్మన్ సాగర్‌రావు సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కేఏస్‌రావు, డీన్ పీకే వైశాలి, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ జగదీశన్, కోఆర్డినేటర్ శ్రీలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

### కేంద్ర మంత్రిని కలిసిన నాయకులు



సంజయ్‌తో మున్నూరు కాపు నాయకులు

**జమ్మికుంట:** పట్టణంలో నిర్వహించే మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం, వన భోజనాల కార్యక్రమానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లో శనివారం నాయకులు కలిసి ఆహ్వానించారు. పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు పొనగంటి రాము, రాజేందర్, రఘు, పొనగంటి రవికుమార్, ఉడుగుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



అంగన్‌వాడీ కేంద్రంలో తహసీల్దార్ రమేశ్

**జమ్మికుంట:** పాపక్కపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ఓటరు నమోదు ప్రక్రియను తహసీల్దార్ రమేశ్ తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో రిజిస్టర్, గర్భిణులు, బాలింతలు, పిల్లల వివరాలడిగి తెలుసుకున్నారు. పట్టణంలో బియ్యం గోదాం రికార్డులు, తనుగుల పరిమలకాలనీలో స్వాధీనం చేసుకున్న ఇసుక డంపును పరిశీలించారు. ఆర్ఐ శంకరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే సమాచారం

### జమ్మికుంట నుంచి ప్రతీరోజు నడిచే రైళ్ల సమాచారం

| | | |
|---|---|---|
| **జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..** | | |
| 12761: | తిరుపతి-కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు) | 05.26 గంటలకు |
| 17003: | రామగిరి ఎక్స్‌ప్రెస్-కాజీపేట్-సిర్పూర్ టౌన్ | 06.05 గంటలకు |
| 17011: | ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్-హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్ | 07.55 గంటలకు |
| 17033: | సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్-భద్రాచలం రోడ్ టూ బల్లార్షా | 10.01 గంటలకు |
| 12757: | కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్ | 10.43 గంటలకు |
| 12721: | దక్షిణ్ ఎక్స్‌ప్రెస్-హైదరాబాద్ టూ హజరాయ్ నిజామొద్దీన్ | (రాత్రి)1.44 గంటలకు |
| 12771: | రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్ | (రాత్రి)1.04 గంటలకు |
| 12791: | ధానాపూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ ధానాపూర్ | 11.34 గంటలకు |
| 16093: | లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్ | 18.08 గంటలకు |
| 16031: | అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, బుధ, గురువారాలు)-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో | 18.08 గంటలకు |
| 17233: | భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్ | 18.25 గంటలకు |
| 17035: | కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్-కాజీపేట్ టూ బల్లార్షా | 23.18 గంటలకు |
| 12592: | యశ్వంత్‌పూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం) | 08.55 గంటలకు |
| **జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..** | | |
| 12772: | రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్ | 04.11 గంటలకు |
| 17234: | భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్ | 05.44 గంటలకు |
| 17036: | బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్ | 07.20 గంటలకు |
| 17012: | ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్ | 13.55 గంటలకు |
| 17034: | సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్‌టౌన్ టూ భద్రాచలం రోడ్ | 14.45 గంటలకు |
| 16032: | అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)-శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ | 15.34 గంటలకు |
| 16094: | లక్నో ఎక్స్‌ప్రెస్ (మంగళ, శుక్ర)-లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ | 16.09 గంటలకు |
| 12758: | కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్ | 16.30 గంటలకు |
| 12792: | సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-దానాపూర్ టూ సికింద్రాబాద్ 1 | 7.42 గంటలకు |
| 12722: | దక్షిణ్ ఎక్స్‌ప్రెస్-నిజామొద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్ | 23.19 గంటలకు |
| 17004: | రామగిరి ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్ | 19.09 గంటలకు |
| 12762: | కరీంనగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆది) కరీంనగర్ టూ తిరుపతి | 20.24 గంటలకు |
| 12591: | గోరఖ్‌పూర్ టూ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం) | 10.09 గంటలకు |

# వీధి కుక్కల నియంత్రణకు చర్యలు



మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**చొప్పదండి:** పట్టణంలో పెరుగుతున్న వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. వీధి కుక్కలను పట్టుకొని వాటికి శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు వివరించారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా నిమజ్జనం ప్రదేశాల్లో ఏర్పాట్లు చేసేందుకు, అదనపు కూలీల ద్వారా పారిశుధ్య పనులను మెరుగుపరిచేందుకు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో నూతన పైపులైన్ వేయాలని, పైపులైన్ లీకేజీల నిర్మూలన, ప్రభుత్వ కార్యాలయాల్లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్ నిర్మాణం చేయనున్నట్లు చెప్పారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు అశోక్, శ్రీనివాస్, సంధ్య, హేమ, అనిత, గంగరాజు, ప్రణీత, మహేశ్, స్వతంత్ర భారతి, మానస, జమున తదితరులు పాల్గొన్నారు.

### ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం

**రామడుగు:** ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో రాజేశ్వరి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న మంచిచెడులను ప్రజలకు చేరవేసేవి పత్రికలేనన్నారు. కొక్కెరకుంట సింగిల్‌విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు జవ్వాజీ హరీశ్, మార్కొండ కిష్టారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పూరెల్ల రాజగోపాల్‌గౌడ్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మండల అధ్యక్షులు బొమ్మరవేని తిరుపతి, గంట్ల జితేందర్‌రెడ్డి, ఒంటెల కరుణాకర్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్, మాజీ సర్పంచ్ పంజాల జగన్‌మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో రాజేశ్వరి తదితరులు

### వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణ మాసం సందర్భంగా శనివారం భక్తుల సందడి కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

| కాంప్లెక్స్ పేరు | ఖాళీల సంఖ్య | అద్దె రూ. |
|---|---|---|
| అమ్మవారి కాంప్లెక్స్ | 0 | 1,680 |
| బీమేశ్వర సదన్ ఏసీ | 0 | 1,344 |
| బీమేశ్వర సదన్ సూట్స్ | 0 | 1,680 |
| బీమేశ్వర గెస్ట్‌హౌస్ | 0 | 2,800 |
| నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ | 0 | 1,008 |
| నందీశ్వర నాన్‌ఏసీ | 0 | 560 |
| నందీశ్వర సూట్స్ | 0 | 2,800 |
| లక్ష్మీగణపతి కాంప్లెక్స్ | 0 | 448 |
| పార్వతీపురం స్పెషల్ | 0 | 672 |
| పార్వతీపురం సాధారణ | 0 | 336 |

- వేములవాడ

### ఓటరు జాబితా సవరించాలి



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

**చిగురుమామిడి:** నవాబుపేట్ గ్రామంలో ఓటరు జాబితా పూర్తిగా తప్పుల తడకగా మారిందని, త్వరలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నందున జాబితాను సవరించాలని గ్రామస్తులు కోరారు. శనివారం ఎంపీడీవో ఖాజామొయినోద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం ఉందని, మురుగు కాల్వల నిర్వహణ లేక దోమలు వ్యాప్తి చెందుతున్నాయని అన్నారు. రోడ్లకిరువైపులున్న గడ్డి, పిచ్చిమొక్కలను తొలగించాలని కోరారు. చాలా వీధుల్లో వీధి దీపాలు వెలగడం లేదన్నారు. కార్యదర్శి సంపత్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆదిమల్లయ్య, అనుమాండ్ల సత్యనారాయణ, బోయిని మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీజీ నీట్‌లో ఆల్ ఇండియా 5,965వ ర్యాంకు



ధరణి ప్రియ

**సైదాపూర్:** ఇటీవల ప్రకటించిన నీట్ పీజీ ఎంట్రెన్స్ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అనగోని సదానందం చిన్న కూతురు డాక్టర్ ధరణి ప్రియ ఆల్ ఇండియా స్థాయిలో 5,965వ ర్యాంకు సాధించి సీటు పొందింది. ధరణి ప్రియ ఎంబీబీఎస్ పూర్తి చేసింది. యూపీఎస్సీ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఢిల్లీలో మున్సిపల్ కార్పొరేషన్‌లో మెడికల్ ఆఫీసర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సైతం చేస్తోంది. నీట్‌లో ర్యాంకు సాధించిన ధరణి ప్రియను శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్, గౌడ సంక్షేమ సంఘం నాయకులు పచ్చిమట్ల శ్రీకాంత్, మార్క అనిల్‌గౌడ్, సామాజిక కార్యకర్త కొమురయ్యగౌడ్, సైదాపూర్ గౌడ సంఘం నాయకులు రాజు, రవీందర్, నవీన్, శ్రీనివాస్, ఆకుల రమేశ్, రవీందర్ అభినందించారు.

# రైతుల కుటుంబ వివరాల నమోదు



జమ్మికుంట: నమోదు ప్రక్రియను సందర్శించిన ఏడీఏ సునీత

**జమ్మికుంట:** బిజిగిరిషరీఫ్ గ్రామంలో రేషన్ కార్డు లేకుండా రుణమాఫీ కాని రైతుల నుంచి కుటుంబ వివరాల నమోదు ఆన్‌లైన్ ప్రక్రియ కార్యక్రమాన్ని హుజూరాబాద్ ఏడీఏ సునీత శనివారం సందర్శించారు. రైతుల వివరాల సేకరణ పర్యవేక్షించారు. ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి రజిత, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

**శంకరపట్నం:** రుణమాఫీపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఏడీఏ శ్రీధర్ తెలిపారు. కేశవపట్నం రైతు వేదికలో రుణమాఫీ కాని రైతుల కుటుంబ నిర్ధారణ, రేషన్ కార్డున్నా రుణమాఫీ కాని రైతులు వ్యవసాయ అధికారులను కలిసి పత్రాలు అందించారు. ఈ ప్రక్రియను ఏడీఏ పరిశీలించారు.

**రైతులందరికీ రుణమాఫీ**

**ఇల్లందకుంట:** రేషన్ కార్డు లేక రుణమాఫీ కాని రైతులకు కూడా ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని కాంగ్రెస్ మండల నాయకుడు గడ్డి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. చింతల ఐలయ్య, గొర్ల సునీల్, ఐలయ్య, శీను, నవీన్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు సహకరించాలి**

**రామడుగు:** రుణమాఫీ కోసం ప్రతి రైతుకు వ్యవసాయాధికారులు సహాయ సహకారాలనందించాలని కాంగ్రెస్ ఎస్సీ డిపార్టుమెంట్ రాష్ట్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వెన్న రాజమల్లయ్య ఒక ప్రకటనలో కోరారు.

### వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



**జమ్మికుంట:** పట్టణంలోని అవాసం గురుకుల పాఠశాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శనివారం డెంటల్ వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. నీటి ట్యాంక్ ప్రారంభించి నోట్ పుస్తకాలు అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రవిచంద్రన్, జమ్మికుంట అధ్యక్షుడు లెంకలపల్లి శరత్‌కుమార్, గవర్నర్ జంధం మాధవి, శ్రీనివాస్, సురేందర్, రాజభాస్కర్, రావికంటి నీలకంఠం, యాంసాని రమేశ్, యాద శ్రీధర్, సతీశ్, రాజు పాల్గొన్నారు.

### కొత్త రేషన్ కార్డులివ్వాలి

**సైదాపూర్:** అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులివ్వాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు పాడిశెట్టి అశోక్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### తహసీల్దార్‌కు సన్మానం

**రామడుగు:** మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకటలక్ష్మిని శనివారం కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఎంపీడీవో రాజేశ్వరి, ఏఈ సుమన్, శ్రీనివాస్, అజ్మత్‌ను సత్కరించారు. మాజీ ఎంపీపీ జవ్వాజీ హరీశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మరవేని తిరుపతి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, కట్ల శంకర్, పూరెల్ల రత్నాకర్, శనిగరపు స్వామి, తడగొండ హన్మంతు తదితరులు పాల్గొన్నారు. గల్ఫ్ జేఏసీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రమేశ్, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య, నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక సేవా చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షులు అనిల్‌కుమార్, సంజయ్ సన్మానించారు.

### ఆర్థిక సాయం

**గంగాధర:** బాధితుడికి మల్లాపూర్ గ్రామానికి చెందిన తూడి లచ్చన్న ఆర్థిక సాయం చేశారు. కొండన్నపల్లి గ్రామానికి చెందిన రామస్వామి కరీంనగర్‌లో కూలి పనికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. రూ.10వేలు శనివారం టీఎల్ యువసేన ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు.